

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కర్నూలు నంద్యాల

శుక్రవారం। 05 డిసెంబరు 2025

పేజీలు 8


- మూడేళ్ళ తర్వాత చిరుత మృతి వెలుగులోకి
- నిందితుల్లో ఏపీ ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కాంట్రాక్ట్ ఉద్యోగి
- సోషల్ మీడియాలో ప్రచారంతో పట్టుబడిన వైనం

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** మూడేళ్ళ క్రితం ఒక చిరుతను చంపిన కేసులో నిందితులను పోలీసులు కటకటలా వెనక్కి పంపారు. నిందితుల్లో ఒక్కరు అటవీశాఖ కాంట్రాక్ట్ ఉద్యోగి ఉన్నారు. సోషల్ మీడియాలో పులి గోర్ల ప్రచారంతో తీగ లాగితే డొంక కదిలింది. చిరుతను చంపిన ఏడుగురిని అటవీ శాఖ అధికారులు అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచారు. నంద్యాల జిల్లా డిఎఫ్ఓ అనురాగ్ మీనా గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. 2023వ సంవత్సరం జూన్ 8వ తేదీన నల్లమల అటవీ ప్రాంతంలోని గాంధీ విగ్రహం వద్ద వన్యప్రాణుల కోసం ఏపి ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కాంట్రాక్ట్ ఉద్యోగితోపాటు మరికొందరు కలసి విద్యుత్ ఉచ్చును ఏర్పాటు చేశారు. మిగతా 2లో



అటవీ శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్న పులిగోర్లు, ఆభరణాలు

# చిరుతను చంపిన నిందితులు అరెస్ట్



విలేఖరులతో మాట్లాడుతున్న ఐఎఫ్ఎస్ అధికారి అనురాగ్ మీన

- మా సమస్యను పరిష్కరించే నాథుడే లేడా..?
- జాయింట్ కలెక్టర్ కారును అడ్డుకున్న ఐరన్బండ, ఎన్నెకండ్ల, గోనెగండ్ల రైతులు

# మా సమస్యలు పరిష్కరించాలి



జాయింట్ కలెక్టర్ కారు ముందు బైఠాయించిన జీడీపీ ఎగువ ప్రాంత రైతులు

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** ప్రతి ఏడాది ఆయకట్టు పొలాలు నీట మునిగిపోతున్నాయి. ఏ నాయకుడు, అధికారి మా కష్టం తీర్చలేదు. ప్రతి ఏడాది రబీలో సాగు చేసుకున్న పంటలు నీట మునుగుతున్నాయి. ఖరీఫ్ సాగు చేసుకునేందుకు వీలు లేదు. మా సమస్యలను పరిష్కరించి వెళ్లాలని ఐరన్బండ, ఎన్నెకండ్ల, గోనెగండ్ల గ్రామాలకు చెందిన జీడీపీ ఎగువ ప్రాంత ఆయకట్టు రైతులు దాదాపు 100 మంది జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ కారు ముందు గురువారం బైఠాయించి కారును అడ్డుకొని నిరసన తెలిపారు. గాజులదిన్నె ప్రాజెక్టు ఎగువ ప్రాంతంలో ప్రాజెక్ట్ నీటి నిలువ కారణంగా 200 ఎకరాల ఆయకట్టు భూములు మునిగి పోతున్నాయని రైతులు కలెక్టర్కు స్పందనలో ఫిర్యాదు చేయడంతో గురువారం జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ ప్రాజెక్టు ఎగువ మిగతా 2లో

# గ్రామాల్లో ఫ్యాక్షన్ రగల్చొద్దు

- వైసీపీ జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి
- ఎంపీటీసీని పరామర్శించిన కాటసాని,శిల్పా,ఇసాక్



విలేఖరులతో మాట్లాడుతున్న దృశ్యం

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో ఫ్యాక్షన్‌ను రగల్చొద్దని వైసీపీ జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం గుర్తు తెలియని వ్యక్తుల దాడిలో గాయపడిన ఎంపీటీసీ హరినాథ్ రెడ్డిని కాటసానితోపాటు మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషలు పరామర్శించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాథమిక వైద్యం అనంతరం హరినాథ్‌రెడ్డిని నంద్యాల పద్మావతినగర్ లోని ఎన్ఐటిటి హస్పటల్‌లో చికిత్స పొందుతున్నారు. అనంతరం కాటసాని, శిల్పా, ఇసాక్‌లు మాట్లాడుతూ నంద్యాల మండలంలోని ఎన్ కొత్తపల్లి ఫ్యాక్షన్ గ్రామంగా ముద్రను అంటగట్టుకుంద న్నారు.గత ఐదు సంవత్సరాల నుంచి ప్రశాంత వాతావరణంలో ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితి మారిందన్నారు. హరినాథ్ రెడ్డిపై హత్యాయత్నాన్ని తీవ్రంగా ఖండిస్తు న్నామన్నారు. హరినాథ్‌రెడ్డికి పార్టీ అండగా ఉంటుందన్నారు.నంద్యాల నియోజకవర్గం లో ప్రశాంత మిగతా 2లో



# వైభవంగా దత్త జయంతి వేడుకలు

- భక్తులతో కిటకిటలాడిన సాయి ఆలయాలు

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్ :** నగరంలోని పలు సాయిబాబా దేవాలయాల్లో దత్తాత్రే యుని జయంతి వేడుకలు గురువారం అత్యంత వైభవంగా జరిగాయి. మార్గ శిరమాస శుక్ల పౌర్ణమి పురస్కరించుకుని పాత బస్టాండ్‌లోని దక్షిణ షిరిడి సాయి బాబా దేవాలయంలో, అశోక్ నగర్‌లోని సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే మోంటి స్సోరి పాఠశాల సమీపంలోని ఎ క్యాంపు సాయిబాబా ఆలయంలో ఆలయ ధర్మకర్త విజయ్‌కుమార్, నిర్వాహకులు లక్ష్మి నారాయణ, అనిల్ కుమార్‌ల ఆద్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుమారు 800మందికిఉచిత భోజనాలు ఏర్పాటు చేశారు. మిగతా 2లో

ఆదోనిని జిల్లాగా ప్రకటించాలని

# స్థానిక నాయకుల ఆందోళనలు



2 లో

సిఎం చంద్రబాబుకు జిల్లా పరిస్థితిని వివరిస్తున్న తిక్కారెడ్డి

పంచాయతీరాజ్‌శాఖ బలోపేతానికి

# కృషి చేస్తాం

- రాష్ట్ర రోడ్లు,భవనాల శాఖ మంత్రి బిసి.జనార్ధన్‌రెడ్డి



2 లో

డిడిఓ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి బీసి.జనార్ధన్‌రెడ్డి

సూర్య



# మా సమస్యలు పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రాంతంలోని ఆయకట్ట భూములలో ఆయన పర్యటించి పరిశీలించారు. నీటి మునిగిన పొలాలు పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్ వాహనంను రైతులు అడ్డగించి ముట్టడించారు. గత కొన్నెళ్లుగా సమస్య ఉంది. ఈ సమస్యను పరిష్కరించేందుకు అధికారులు, నాయకులు ముందుకు రావడం లేదని రైతులు జాయింట్ కలెక్టర్తో వాదనకు దిగారు. అయకట్టు రైతులు నజీర్అహమ్మద్, రమేష్నయుడు, మాజీ సర్పంచ్ బజారి, వీరేష్ సబ్ కలెక్టర్ తో మాట్లాడుతూ జీడీపీ అధికారులు 376 మీటర్ల వరకు నీటిని నిలువ చేస్తే కొంత భూమి మాత్రమే నీట మునుగుతుంది. అలా కాదని 377 మీటర్ల వరకు నీటి నిలువ చేస్తే దాదాపు 200 ఎకరాల వరకు ఆయకట్టు భూమి నీట మునుగుతుందన్నారు. ఈ ఏడాది 377 వీ టర్ల వరకు నీటిని నిలువ చేయడంతో గోనెగండ్ల, ఐరన్బండ, ఎన్నెకండ్ల తదితర గ్రామాల రైతులు సాగు చేసుకున్న పత్తి, మిరప, వేరుశనగ, ఉల్లి, మొక్కజొన్న పంటలు దాదాపు 180 ఎకరాలలోని పంట నీటి మునిగి దాదాపు రూ.2కోట్ల మేర పంటనష్టం జరిగిందని జాయింట్ కలెక్టర్కు వివరించారు. భూమిని సర్వే చేయకుండా భూమిని రైతులతో కోన గోలు చేయకుండా నీటిని ఎట్లా నిలుపుతారని వారు ప్రశించారు. జీడీపీ కట్ట ఎత్తు పెంచతుండటంతో నీటి నిలువ శాతం కూడా ఒక టీఎంసీ



రైతులతో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్

పెరగనుంది కావున అందుకు గాను అదనంగా 627 ఎకరాల భూసేకరణ చేయాల్సిందని అందుకు గాను భూమి కోల్పోయిన రైతులకు భూమికి బదులు భూమితో పాటు జీవో నెం 98 ప్రకారం భూమి నష్టపోయిన రైతు కుటుంబంలో ఒకరి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కోరుతూ వినతి పత్రం జాయింట్ కలెక్టర్ కు అందజేశారు. ఇందుకు స్పందించిన జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ మాట్లాడుతూ రైతుల కోరిక మేరకు 376 మీటర్ల లోపే నీటిని నిలుపే విధంగా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. భూమి కొనుగోలు కు సంబంధించిన ఫైల్ కలెక్టర్ కార్యాలయం నందు ఉందని దాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.

# గ్రామాల్లో ఫ్యాక్షన్ను రగల్చొద్దు

(మొదటి పేజీ తరువాయి)



హరినాథ్రెడ్డిని పరామర్శిస్తున్న దృశ్యం

వాతావరణాన్ని చెడగొడుతున్నారన్నారు. వైసీపీ నాయకులు, కార్యక ర్తలపై దాడులు, దౌర్జన్యాలు చేస్తూ ఆరాచకాన్ని సృష్టిస్తున్నారన్నారు. త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో దాడులు పెరిగాయన్నారు. హరినాథ్రెడ్డిపై దాడి చేసిన వారు సొంత బంధు వులపై దాడి చేసి హత మార్చాలన్న దుర్బుద్ధితో చేశారన్నారు. పోలీ సు శాఖ కఠినంగా వ్యవహరించాలని కోరారు. పోలీసులపై తమకు విశ్వాసం ఉందన్నారు. దౌర్జన్యాలను అణచి వేయాలని కోరారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఎటువంటి హత్యలు, దౌర్జన్యాలు చేయలేదన్నారు. గ్రామాభివృద్ధికి కృషి చేశామన్నారు. ఇదే పరిస్థితి ఇప్పటికి కొనసాగితే ఎవరికి మంచిది కాదన్నారు. ఇటువంటి ఘటనలు పునరావృత్తం కాకుండా చూడాలన్నారు. అనంతరం ఎస్పీని కలసి వివరించారు. అంతకు ముందు నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్రె డ్డి ఇంటి నుంచి ఆసుపత్రి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిపి మధుసూదన్రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్ని సా, వైసీపీ జిల్లా విభాగాల నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**టీడీపీ నాయకులపై కేసు నమోదు** : హరినాథ్రెడ్డిపై జరిగిన దాడి కేసులో బొజ్జ కమల ఫిర్యాదు మేరకు ఎనమిది పై పోలీసులు కేసు నమోదు చేశారు. రాజేష్తోపాటు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మార్క్ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డితోపాటు సోదరుడు తాతిరెడ్డి నాగేశ్వరరెడ్డి మరో ఐదుగురిపై పోలీసులు వివిధ సెక్షన్ల క్రింద పోలీసులు కేసు నమోదు చేశారు. రూరల్ సీఐ ఈశ్వరయ్య దర్యాప్తును చేపట్టారు.

# పంచాయతీరాజ్శాఖ బలోపేతానికి కృషి చేస్తాం..

**డోన్రూరల్, మేజర్న్యూస్:** పంచాయితీరాజ్ శాఖను బలోపేతానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టు బడులు, మౌళికవసతులశాఖ మంత్రి బీసి.జానార్ధన్రెడ్డి అన్నారు. గురువా రం పట్టణంలోని స్థానిక ఎంపిడిఓ కార్యాలయ ఆవరణంలో నూతన డిడిఓ కార్యాలయ ప్రారంభో త్సవానికి ముఖ్య అతిధిగా మంత్రి బీసి.జనార్ధన్రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు స్థానిక అధికారులు, కూటమి నాయకులు ఘన స్వాగతం పలికారు. తొలుత ప్రారంభోత్సవ శిలాఫలకంను ఆవిష్కరించారు. అలాగే నూతన కార్యాలయ భవనాన్ని మంత్రి బీసి.జనార్ధన్రెడ్డి ప్రారంభిం చారు. అనంతరం డిప్యూటి సిఎం పవన్కళ్యాణ్ ప్రసంగాన్ని లైవ్లో వీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి బీసి.జనార్ధన్రెడ్డి మాట్లాడుతూ డివిజన్ స్థాయిలో అధికారి ఉండడం పంచాయితీరాజ్శాఖలో పాలనా సౌలభ్యం కోసం దోహదపడుతుందన్నారు. క్షేత్రస్థాయిలో పాలన,సంక్షేమ పథకాల అమలుపై పర్యవేక్షణ పెరుగుతుందన్నారు. పంచాయితీరాజ్శాఖలో వస్తున్న విప్లవాత్మకమైన మార్పులను అధికారులు అందిపుచ్చుకోవాలని సూచించారు. కీలకమైన మహా త్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం కొంతమంది అధికారులు, ఫీల్డ్ అసిస్టెంట్ల అలసత్వం కారణంగా నిధులు వెనక్కి వెళ్తున్నాయని తెలిపారు.

**వంతెన నిర్మాణానికి కోటి నిధులు మంజూరు :** 44వ నెంబర్ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్న నేపథ్యంలో పట్టణంలో నుండి సాయిబాబా ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బంది కలగకుండా రూరల్ పోలీసుస్టేషన్ సమీపంలో నూతనంగా వంతెన నిర్మాణానికి ఆలయ కమిటీ సభ్యుల విజ్ఞప్తి మేరకు కోటి రూపాయల నిధులు మంజూరు చేసినట్లు మంత్రి బీసి.జనార్ధన్రెడ్డి తెలిపారు. అనంతరం మంత్రి బీసి.జనార్ధన్రెడ్డికి కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ వై.నాగేశ్వరరావుయాదవ్, ఆర్డిఓ నరసింహు లు, డిడిఓ నరసింహరెడ్డి, డిఎస్పి శ్రీనివాసులు, ఎంపిడిఓ వెంకటేశ్వరరెడ్డి, ఎంపిపి రేగటి రాజశేఖర్రెడ్డి, బెస్త కార్పోరేషన్ డైరెక్టర్ ప్రజావైద్యశాల బెస్త మల్లికార్జున, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ వలసల రామకృష్ణ, ప్యాపిలి మండల టిడిపి అధ్యక్షుడు మెట్టుపల్లె సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

### రేషన్ దుకాణాలను తనిఖీ చేసిన రెవెన్యూ ఇన్స్పెక్టర్

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి. బెళగల్ మండలం కంబదహాల్ గ్రామంలో గురువారం రేషన్ దుకాణాలను రెవెన్యూ ఇన్స్పెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో వున్నా 10,వ దుకాణం 35 నంబర్ రేషన్ దుకాణాలను తనిఖీ చేసి ప్రభుత్వం నుండి ప్రజలకు అందించాల్సిన ప్రజా పంపిణీ సరుకులు బియ్యం,కంది పప్పు,చక్కెర, జొన్నలు,రాగులు,గోధుమలు వంటి సరుకులను క్రమం తప్పకుండా ప్రతి నెల అందించాలని,అదేవిదంగా ప్రజా పంపిణిలో ఏలాంటి అక్రమాలు,అవకతవకలు లేకుండా పంపిణీ చేయాలనీ సూచించారు. 60ఏండ్లు పై బడిన వృద్దులకు తమ ఇంటివద్దకే రేషన్ అందించాలని సూచించారు. ప్రజా పంపిణీ లో అక్రమాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని రెవెన్యూ ఇన్స్పెక్టర్ తరుణ్ తెలిపారు. ఈకార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ తరుణ్, గ్రామ వీఆర్ఓ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# చిరుతను చంపిన నిందితులు అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి)

ఆ ఉచ్చులో చిరుతపులి పడి చనిపోయింది. విషయం బయటికి రాకుండా నిందితుడు చిరుత పులి గోర్లను తీసి మృతదేహాన్ని కాల్చి వేశారు. ఇదంతా మూడేళ్ళ క్రితం జరిగింది. తాజాగా నంద్యాల పట్టణంలోని పద్మావతినగర్లో టాటూ సెంటర్ను నిర్వహిస్తున్న ప్రణవ్ సోషల్ మీడియాలో పులిగోరుతో ఆభరణాన్ని చేయించుకున్న విషయాన్ని ప్రచారం చేశాడు. ఆ విషయం కాస్త అటవీ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి వెళ్ళింది. ఆ శాఖ విచారణ మొదలు పెట్టింది. అందులో భాగంగా మొదటగా ప్రణవ్ను రెండు రోజుల క్రితం నంద్యాల త్రీ టౌన్ సీఐ కంబగిరిరాముడు సహకారంతో అటవీ శాఖ విజిలెన్స్ శాఖ బృందం అదుపులోకి తీసుకుంది. ప్రణవ్ను రెండురోజులుగా విచారించడంతో 2023లో చిరుతను ఉచ్చు వేసి చంపిన ఘటన వెలుగులోకి వచ్చింది. పులిగోరును ఎవరి వద్ద నుంచి కొనుగోలు చేసింది, ఇందుకు సంబంధించిన చెల్లింపు వివరాలను అతని నుంచి రాబట్టారు. చిరుతపులి నుంచి మొత్తం 13 గోర్లను నిందితులు సేకరించారు. అందులో ఐదు గోర్లను వివిధ వ్యక్తుల నుంచి అటవీ శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుల్లో ఏడుగురిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచారు.

# వైభవంగా దత్త జయంతి వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)

వినాయక ఘాట్లోని సాయి బాబా దేవాలయం, కొత్తపేటలో ని సాయిబాబా దేవాలయం, కృష్ణారెడ్డినగర్లోని సాయి బాబా దేవాలయంతో పాటు పలు ఆలయాల్లో సాయిబాబా కు అభిషేకాలు, పట్టు వస్త్రాలు, పూలతోఅలంకరణలు చేశారు. హారతి, దూప్ హారతి, షేజ్ హార తులు ఇచ్చారు. సాయి సత్యవ్ర తాలు చేశారు. రాత్రి స్వామి వార్లకు పల్లకి సేవ నిర్వహించారు. ఆలయాల కమిటీల ద్వారా భక్తులకు అన్నదానాలు చేశారు. వేలాదిమంది భక్తులు సాయిబాబా స్వామి వార్లను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.



దర్శనానికి క్యూలైన్లో నిల్చున్న భక్తులు

# దత్త దర్శనం..స్మరణ పుణ్యఫలం

**-వైభవంగా దత్త జయంతి వేడుకలు**





శ్రీదత్తాత్రేయునికి అభిషేకాలు చేస్తున్న దృశ్యం, ప్రత్యేక అలంకరణలో శ్రీసాయినాధుడు

**నంద్యాల కల్చరల్, మేజర్న్యూస్ :** శ్రీదత్తా అని స్మరించినంతనే మన మనస్సులోని కోరికలు తీర్చునని పురాణాలు పేర్కొంటాయి. సర్వజీవు లకు జ్ఞానబోధ, జ్ఞానమయం, ప్రేమ, సత్యానందమయం, ధర్మమ యం తరింప చేయడటమే దత్తమూ ర్తి అవతారం. మార్గశిర శుద్ధ పూర్ణి మ నాడు అత్రి అనసూయ దంపతులకు త్రిమూర్తుల వరప్రభావం వల్ల దత్తుడు జన్మించా డని ఈ పౌర్ణమిని దత్త జయంతిగా జరుపుకుంటాం. గురువారం దత్త జయంతి రావడంతో పట్టణంలోని సాయిబాబా ఆలయంలో వెలసిన శ్రీదత్త ఆలయంలో స్వామివారికి అభిషేకం, పండ్లు, వివిధ రకాల పండ్ల రసాలతో అభిషేకం చేశారు. దత్త అవతారమూర్తి సాయిబాబాకు ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు చేశారు. దత్త దర్శనం అత్యంత పుణ్యఫలం అని ప్రజల నమ్మకం.

## ఆదోనిని జిల్లాగా ప్రకటించాలని స్థానిక నాయకులు ఆందోళనలు

- ★ **జిల్లాలో తెదేపా పరిస్థితిని సిఎం చంద్రబాబుకు వివరించిన జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి**
- ★ **జిల్లా ఇంఛార్జ్ మంత్రి, ఎంపి, ఎమ్మెల్యేలు చర్చించుకుని రావాలని సిఎం వివరణ**

**కర్నూలు, మేజర్న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి గురువారం తెదేపా జాతీయ అధ్యక్షులు, సిఎం చంద్రబాబునాయుడును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా తిక్కారెడ్డి జిల్లాలో తెలుగుదేశం పార్టీ పరిస్థితిని సిఎం చంద్రబాబుకు కులంకుషంగా వివరించారు. కర్నూలు జిల్లాలో ముఖ్యంగా ఆదోనిని జిల్లాగా ప్రకటించాలని స్థానిక నాయకులు ఆందోళనలు చేపట్టారని అధ్యక్షులు తిక్కారెడ్డి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సిఎం చంద్రబాబునాయుడు తిక్కారెడ్డితో మాట్లాడుతూ ఈ విషయం ఇప్పటివరకు నా దృష్టికి ఎవ్వరూ తీసుకురాలేదని చెప్పారు. ఆదోనిని జిల్లాగా చేస్తామని మనం ఎన్నికలకు ముందు ఏమైనా హామీ ఇచ్చామా అని తిక్కారెడ్డిని ప్రశ్నించగా ఎన్నికలకు ముందు ఇలాంటి డిమాండ్ ఆదోని ప్రాంతంలో లేదని అందువల్ల ఆ సమయంలో ఎలాంటి హామీ ఇవ్వలేదని సిఎంకు తెలియజేశారు. ఇందుకు స్పందించిన సిఎం చంద్రబాబునాయుడు జిల్లా మంత్రి, ఇంచార్జ్ మంత్రి, తెదేపా పార్టీ జోనల్ ఫైవ్, ఇంచార్జ్, పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇంచార్జ్లు, పార్టీ నాయకులందరు కలిసి చర్చించుకుని విషయాన్ని తన దృష్టికి తీసుకురావాలని సిఎం చంద్రబాబు జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డికి వివరించారు. సిఎంను కలిసిన వారిలో మంత్రాలయం నియోజకవర్గ నాయకులు చిన్న బసప్ప వున్నారు.

# మద్దూరు సుబ్బారెడ్డి ఒక వ్యక్తి కాదు శక్తి...

**- రాజకీయ భీష్మచార్యుడు నంద్యాల మాజీ ఎంపీ**
**- 113 వ జయంతి వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే**
**- మద్దూరు వంశస్థులను సన్మానించిన పాఠశాల బృందం**




**నందికొట్కూరు రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర రాజకీయాల్లో మాట తప్పని,మడమతిప్పని నేత విలువలతో కూడిన రాజకీయాలు చేసిన వ్యక్తి రాష్ట్రంలో పేరు ప్రఖ్యాతలు సంపాదించిన ఏకైక రాజకీయ నాయకుడు దివంగత మాజీ నంద్యాల పార్లమెంట్ సభ్యుడు మద్దూరు సుబ్బారెడ్డి ఒక వ్యక్తి కాదు శక్తి అంటూ నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య కొనియాడారు. గురువారం మండల పరిధిలోని బ్రాహ్మణకొట్కూర్ గ్రామంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాజీ పార్లమెంటు సభ్యుడు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ దివంగత మద్దూరు సుబ్బారెడ్డి 113 వ జయంతి మరియు పాఠశాల 64వ వార్షికోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య తో పాటు మద్దూర్ వంశస్తులైన సహకార సొసైటీ చైర్మన్ మద్దూరు హరి సర్వోత్తమ రెడ్డి లు హాజరయ్యారు. ముందుగా చదువుల తల్లి సరస్వతీ విగ్రహానికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దివంగత మద్దూరు సుబ్బారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ గ్రామీణ ,ప్రాంతాలలోని విద్యార్థినీ ,విద్యార్థులు విద్యను అభ్యసించాలనే ఉద్దేశంతో రాష్ట్రంలో 324 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను స్థాపించి వాటికి పునాది వేసి శంకుస్థాపన చేశారని ఆ మహానుభావుని ద్వారా నేడు మన విద్యను అభ్యసిస్తున్నామని విద్యార్థులకు గుర్తు చేశాడు. అధికారంలో ఉన్న లేకపోయినా ప్రజల కోసం పాటుపడే ఏకైక వ్యక్తి మరియు ప్రజాభిమానాన్ని సంపాదించారని నిజాయితీ ,నిబద్ధత మద్దూరు సుబ్బారెడ్డిదే అన్నారు. శాసనమండలిలో ఏకగ్రీవ సభ్యుడుగా ఎన్నికైన వ్యక్తి మద్దూరు సుబ్బారెడ్డి అన్నారు.గ్రామాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ వైద్యశాలను ఏర్పాటు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు.గ్రామ సర్పంచ్ పదవి నుంచి మండల సమితి ప్రెసిడెంట్ ,జిల్లా పరిషత్ చైర్మన్ ,శాసనమండలి సభ్యుడు మరియు పార్లమెంట్ సభ్యుడుగా అంచెలంచలుగా ఎదిగి రాష్ట్ర రాజకీయాల్లో కాకలు తిరిన యోధుడిగా పేరు సంపాదించుకున్నారన్నారు.మద్దూరు సుబ్బారెడ్డి సహకారంతో ఎంతోమంది ఉద్యోగాలు పొంది ఉన్నతమైన హోదాలో ఉన్నారని పలువురు వ్యక్తలు కొనియాడారు .అనంతరం కేక్ కట్ చేసి జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాదరెడ్డి , గ్రామ సర్పంచ్ మరియమ్మ,జనసేన నాయకులు మండ్లెం రామిరెడ్డి , మున్సిపాలిటీ వైస్ చైర్మన్ మొల్ల రబ్బానీ మాజీ ఎంపిటిసి ఖాజా మొహిద్దీన్, మిద్తుర్ మండల కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి, రాష్ట్ర యాదవ సంఘ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్ , మాజీ సర్పంచ్ ఖలీల్ భేగ్, విద్యా కమిటీ చైర్మన్ పుల్లన్న ,పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బంగారు కుటుంబాల అర్హతలను పునఃపరిశీలించాలి

**:– కమీషనర్ విశ్వనాథ్**

**కర్నూలు (కెఎంసి), మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్టనర్‌షిప్(పి4) పథకం కింద బంగారు కుటుంబాల అర్హతలను పునఃపరిశీలించాలని నగరపాలక కమీషనర్ పి విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. మార్గదర్శకులను కూడా త్వరితగతిన అన్వేషించాలని కమీషనర్ సూచించారు. గురువారంస్థానిక ఎస్‌బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో అడ్మిన్ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ నగరంలో పి4 పథకం కింద రూ.10,600 లు బంగారు కుటుంబాలను గుర్తించామని, ఈ నెలాఖరులోగా వారి అర్హతలను మరో మారు పక్కాగా పరిశీలించాలని సూచించారు. 629మంది మార్గదర్శకులను ఇప్పటికే ఎంపిక చేశామని, వారికి 3,709మంది బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేందుకు అనుసంధానం చేశామన్నారు. మిగిలిన బంగారు కుటుంబాలను ఆగస్టు 15లోపు దత్తత తీసుకునేలా మార్గదర్శకులను అన్వేశించాలని తెలిపారు. సచివాలయంలో ఉన్న ప్రతి కార్యదర్శి ఈ ప్రక్రియను పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ద చూపాలని సూచించారు. అదేవిధంగా ఆస్తి పన్ను, కొళాయి, ట్రేడ్ లైసెన్స్ రుసుముల వసూళ్లపై దృష్టి సారించాలని కమీషనర్ ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమీషనర్ ఆర్‌జివి కృష్ణ, సూపరింటెండెంట్ మంజూర్ బాబు, స్పెషల్ ఆఫీసర్ సుహైల్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మిగనూరు తహసీల్దార్ కార్యాలయం ముందు వినూత్న నిరసన

**-కార్యాలయం ముందు ఇంటి గుడిసె వేసేందుకు ప్రయత్నం**
**-వారంలోపు గోవిందమ్మకు నివేస స్థలం కేటాయిస్తామని హామీ ఇచ్చిన తహసీల్దార్**
**-ఆందోళన విరమించిన బాధితురాలు**


కార్యాలయం ముందు గుడిసె వేసేందుకు గుంతను తవ్వుతున్న దృశ్యం


భాదితులతో మాట్లాడుతున్న తహసీల్దార్ శేషఫణి

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్:** ఎమ్మిగనూరు తహసీల్దార్ కార్యాలయం ముందు సమత సైనిక్ దళ్ రాష్ట్ర అధికార ప్రతినిధి రంగన్న ఆధ్వర్యంలో వినూత్న నిరసన కార్యక్రమం గురువారం చేపట్టారు. మంత్రాలయం మండలం కల్లుకుంట గ్రామానికి చెందిన దళిత మహిళ గోవిందమ్మా కుమారుడు వేరే మహిళను వివాహం చేసుకోవడంతో గ్రామం నుండి ఆ కుటుంబాన్ని వెలివేశారు. అయితే గోవిందమ్మ గ్రామంలోకి వస్తే గొడవలు జరుగుతాయని ఉద్దేశంతో అటు రెవిన్యూ, పోలీస్ అధికారులు వెళ్లకుండా ఆదేశాలు జారీ చేశారు. తాను నివసించేందుకు స్థలం చూపించాలని అధికారుల చుట్టూ తిరగడంతో కొన్ని రోజుల క్రితం కలెక్టర్‌ను కలిశారు. ఎమ్మిగనూరులో గోవిందమ్మకు స్థలం మంజూరు చేయాలని ఆదేశించడంతో, తహసిల్దార్ స్థలం మంజూరు విషయంలో జాప్యం చేయడంతో గోవిందమ్మా ఎక్కడ ఉండాలని ఆవేదన వ్యక్తం చేసింది. గోవిందమ్మకు ఇంటి నివేస స్థలం మంజూరు చేసే వరకు తహసిల్దార్ కార్యాలయం ముందు గుడిసె వేసి ఆమెను నివసించేందుకు ఏర్పాటు చేస్తుండగా పోలీసులు,తహసిల్దార్ అడ్డుకున్నారు.వారంలోపు గోవిందమ్మా కు స్థలం కేటాయిస్తామని తహసిల్దార్ శేషఫణి హామీ ఇవ్వడంతో బాధితులు ఆందోళన విరమించారు. ఇప్పటికే ఆమెకు స్థలం కేటాయించే పనిలో రెవిన్యూ సిబ్బంది ఉన్నారని తెలిపారు.

# ఘనంగా అమర గాయకులు ఘంటసాల 104వ జయంతి వేడుకలు

**ఆళ్లగడ్డ , మేజర్ న్యూస్ :** అమర గాయకులు ఘంటసాల వెంకటేశ్వర రావు 104వ జయంతి వేడుకలు ఆళ్లగడ్డలో గురువారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విద్యాసంస్థల అధినేత అనంత రామ సుబ్బారెడ్డి, గ్యాస్ పుల్లయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారి చేతుల మీదుగా ఘంటసాల వెంకటేశ్వర రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో లలితకళా సమితి వ్యవస్థాపకుడు బిజ్జం వెంకటేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథులకు మరియు ఘంటసాల అభిమానులకు కండువాతో సన్మానించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షునిగా పుల్లయ్య గారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి, సాంబశివరెడ్డి, గుర్రెడ్డి,కృష్ణారెడ్డి, నాగరాజు, మౌలాలి, సంజీవరెడ్డి, నారాయణ, కృష్ణమాచారి, కృష్ణయ్య, నారపురెడ్డి, సుధాకర్ రెడ్డి, రామచంద్రుడు. భాష. గుర్రప్ప అభిమానులు పాల్గొన్నారు.


ఘంటసాల వెంకటేశ్వరరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాలులర్పిస్తున్న దృశ్యం

# హిందూ మహాసమ్మేళనం విజయవంతం చెయ్యాలి


సమావేశంలో భాజాపా నాయకులు

**నందవరం, మేజర్‌న్యూస్ :** ఈ నెల 13వ తేదిన ఎమ్మిగనూరు పట్టణం లోని తేరుబజారులో జరిగే హిందూ మహా సమ్మేళన సభను వియవంతం చెయ్యాలని భాజాపా నాయకులు విజిఆర్ దయాసాగర్, నందవరం గురురాజ దేశాయిలు పిలుపునిచ్చారు. గురువారం నంద వరం భాజాపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ హిందువుల ఐక్యతను చాటు కునేందుకు ఈ మహా సమ్మేళనంకు తరలిరావాలన్నారు. హిందువులందూ కలిసికట్టుగా విచ్చేసి సమేళనం చేసుకోవడం ఎమ్మిగనూరుకు ఓ శుభపరినామానంగా ఉంటుందన్నారు. మనలోని ఐత్యతారాగాన్నితెలుపుకునేందుకు ఇలాంటి సమ్మేళనాలుదోహదపడతాయి కావున ప్రతి హిందూ సమ్మేళనంలో హాజరుకావాలన్నారు.ఈ కార్యక్రమంలో నందవరం మాజీ సర్పంచ్ రామన్న గౌడు, భాజాపా నాయకులు బిఎల్ నారాయణ, రాం చరణ్, కురువ బడేసాబ్, గాజుల సురేంద్ర, కాశీం నాయుడు, లోకేష్, శివ, దానియల్, చందూ , వీరేష్‌లు పాల్గొన్నారు.

# ఎరువుల,పురుగు మందులు మోతాదుకు మించి వాడకూడదు


రైతు శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న డిడిఎ చెన్నయ్య

**దొర్నిపాడుమేజర్,న్యూస్ః** రైతులు ఎరువులు మరియు పురుగు మందులు మోతాదుకు మించి వాడరాదని నంద్యాల జిల్లా వనరుల కేంద్రం డిడిఎ చెన్నయ్య రైతులకు సూచించారు. గురువారం మండల పరిధిలోని చాకరాజు వేముల గ్రామంలో మండల వ్యవసాయ అధికారిని ప్రమీళ అద్యక్షతన రైతులకు రైతు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు సాగులో మేలైన పద్దతుల గురించి రైతులకు అవగాహన కల్పించారు. అందులో వరి పంట సాగు చేసిన రైతులు నారుమడి పద్దతి ద్వార నాటడం కంటే విత్తనాన్ని నేరుగా విత్తుకోవడం ద్వార పెట్టుబడి తగ్గించుకోవచ్చని ఆయన రైతులకు సూచించారు. అలాగే పంట దాదాపు వారం రోజుల ముందే కోతకు వస్తుందని జొన్న సాగు చేసిన రైతులు ఎరువులను మూడు దఫాలుగా అవి దుక్కిలో మొదటి దఫా, పైరు 20 నుంచి 25 రోజులలో రెండవ దఫ పంట విత్తిన 35 రోజులలో మూడవ దఫా వేసుకోవడం వల్ల పంటకు పోషకాలు సమృద్ధిగా అందడమే కాకుండా పెట్టుబడిని కూడా తగ్గించుకోవచ్చని రైతులు ఎరువులు మరియు మందులు మోతాదుకు మించి వాడరాదని ఆయన రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి కె. వెంకటేశ్వర రెడ్డి, మండల వ్యవసాయ అధికారిని ప్రమీళ, గ్రామ రైతులు , వ్యవసాయ సిబ్బంది మహేష్ పాల్గొన్నారు.

# కుష్ఠువ్యాధి నివారణకు కృషి చేద్దాం

**కుష్ఠువ్యాధి న్యూక్లియస్ వైద్యాధికారిణీ డాక్టర్ తేజస్విని**


మహిళను పరీక్షిస్తున్న వైద్యాధికారి డాక్టర్ తేజస్వినీ

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ః** కుష్టువ్యాధి నివారణకు మనమందరం కృషి చేద్దామని కుష్టువ్యాధి న్యూక్లియస్ వైద్యాధికారిణీ డాక్టర్ తేజస్విని అన్నారు. గురువారం ప్యాపిలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఎల్‌సిడిసి సర్వే రికార్డులను పరిశీలించి, సర్వేలో కొత్తగా వచ్చిన ముగ్గురు కుష్టువ్యాధి కేసులను పరిశీలించి మందులు, రికార్డులను తనిఖీ సిబ్బందికి సూచనలు, సలహాలిచ్చారు. అనంతరం ఫీల్డ్‌లో భాగంగా ఇంటిని సందర్శించి సర్వేను క్రాస్ చెక్ చేసి ఎక్స్ మార్క్ చేసిన గృహాలను సందర్శించి క్లియర్ చేయాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాహుల్, రామచంద్రారెడ్డి, రాఘువేంద్రగౌడ్, సుమతిదేవి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# కంబగిరి స్వామిని దర్శించుకున్న డిసిఎంఎస్ చైర్మెన్


కంబగిరి స్వామికి పూజలు చేస్తున్న వై.నాగేశ్వరరావుయాదవ్

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ః** మండల పరిధిలోని రాచర్ల గ్రామంలో కంబగిరి స్వామి వారి వార్షికోత్సవం సందర్భంగా గురువారం డిసిఎంఎస్ చైర్మన్ వై.నాగేశ్వరరావు యాదవ్ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గార్లదిన్నె టిడిపి సీనియర్ నాయకులు శేఖర్ రోడ్డు ప్రమాదం జరిగడం వల్ల వై.నాగేశ్వరరావుయాదవ్ ఆయన స్వగృహానికి వెళ్ళి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రాచర్ల శ్రీరాములు, కంబగిరిస్వామి, బూరుగుల చిన్నికృష్ణ, రాజు, భాస్కర్ పాల్గొన్నారు.

# ఆకుమల్లలో భారీ ఎద్దుల బండలాగు పోటీలు

**సంజామలమేజర్,న్యూస్ః**



సంజామల మండలం ఆకుమల్ల గ్రామంలో శ్రీ కాశినాయన ఆరాధన మహోత్సవం సందర్భంగా ఈ నెల 6వ తేదీన రాష్ట్రస్థాయి ఎద్దుల బండలాగు పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఉదయం 8గంటలకు ప్రారంభమయ్యే ఈ పోటీలలో విజేతలకు భారీ బహుమతులు అందించనున్నారు. మొదటి బహుమతిగా రూ. 60,000, రెండవ బహుమతి రూ. 50,000, మూడవ బహుమతి రూ. 40,000, నాల్గవ బహుమతి రూ. 30,000వేలు అందజేయనున్నారు.

సూర్య www.suryaa.com
శుక్రవారం | 05 డిసెంబరు 2025

## సొసైటీని రద్దు చేసి చేపల వేలంపాట నిర్వహించాలి


మంత్రి బీసీ.జనార్ధన్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న వెంకటాపురం గ్రామస్తులు

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్‌:** మండల పరిధిలోని వెంకటాపురం తుమ్మల చెరువులో గత కొన్ని ఏళ్ళుగా చేపల పెంపకం చేపడుతున్న సొసైటీని రద్దు చేసి గ్రామస్తుల ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించాలని వెంకటాపురం గ్రామస్తులు మేడబోయిని గొల్ల మధుసూదన్, సాగునీటి సంఘం చైర్మన్ పెరుగు శ్రీనివాసులు, మాజీ చైర్మన్ గొల్లచంద్రన్నయాదవ్‌లు గురువారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో మంత్రి బీసీ.జనార్ధన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేపల పెంపకం ద్వారా వచ్చిన ఆదాయాన్ని గ్రామాభివృద్ధికి కేటాయించకుండా సొసైటీ సభ్యులు అక్రమార్జనకు పాల్పడుతున్నారని ఆరోపించారు. గ్రామస్తులు ఎవ్వరైనా చేపలు పట్టుకునేందుకు వెళితే వారిపై ధౌర్జన్యానికి పాల్పడి అక్రమ కేసులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదివరకే సదరు అంశంపై జిల్లా కలెక్టర్‌కు కూడా ఫిర్యాదు చేశామన్నారు. కావున తక్షణమే సొసైటీ పై చర్యలు తీసుకోవాలని వారు మంత్రి బీసీ.జనార్ధన్‌రెడ్డిని కోరారు.

## గ్రామాలను అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**–ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి – డిడిఓ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బుడ్డా**


డిడిఓ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్‌:** ప్రభుత్వ సేవలను అధికారుల ద్వారా ప్రజలకు చేరువచేస్తు గ్రామాలను అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని శ్రీశైలం నియోజకవర్గం శాసన సభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని బాపనంతాపురం గ్రామంలో ఎంపిడిఓ నాగేంద్ర ఆధ్వర్యంలో డివిజన్ అభివృద్ధి కార్యాలయ ప్రారంభ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుడ్డా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేసేందుకు డిడిఓ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దేశానికి పట్టుకొమ్మలైన గ్రామాలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఆ దిశగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఇప్పటికే శ్రీశైలం నియోజకవర్గంలో కోట్ల నిధులతో ఎన్నో అభివృద్ధి పనులు చేయడం జరిగిందని అన్నారు. శ్రీశైలం నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశల్దార్ రత్నరాధిక, వ్యవసాయాధికారి హేమలత, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కార్యకర్తపై జాయింట్ కలెక్టర్ ఆగ్రహం

**-ముందే రికార్డును రాసి ఉంచినట్లు గ్రహించిన జాయింట్ కలెక్టర్**


పాఠశాలను పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** ఐరన్బండ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంను గురువారం కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ పరిశీలించి అంగన్ వాడీ కార్యకర్తపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం గోనెగండ్ల మండలంలోని ఐరన్బండ గ్రామంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ పర్యటించారు. ప్రాథమిక పాఠశాలను, అంగన్వాడీ కేంద్రమను ఆయన పరిశీలించారు. పాఠశాలలో బాత్రూమ్లను విద్యార్థుల గదులను నీటి వసతిని రికార్డులను పరిశీలించారు. విద్యబోధన ఎలా సాగుతుందని తెలుసుకున్నారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంను తనిఖీ చేశారు. అక్కడి రికార్డులను పరిశీలించారు. పిల్లల ఎత్తు, బరువుకు సంబంధించిన రికార్డును ఆయన చూశారు. అనంతరం ఆయన పిల్లల ఎత్తును, బరువును స్వయంగా జాయింట్ కలెక్టరే పరిశీలించారు. రికార్డులో ఉన్నది వాస్తం గా ఉన్నది వేరుగా ఉండటంతో ముందుగా రికార్డు వ్రాసి నట్లు ఆయన గమనించారు. ఇలా ఎలా వ్రాశారు. అని ఇలాంటి పొరపాటు ఎలా చేస్తారని అంగన్వాడీ కార్యకర్తపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

## రైతునగర్‌లో జిల్లా అభివృద్ధి కార్యాలయం ప్రారంభం


జిల్లా అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్ న్యూస్ :** అభివృద్ధి శాఖలను డివిజనల్ స్థాయిలో తీసుకుని వచ్చి ప్రజలకు త్వరితగతిన సేవలందించడమే ప్రధానంగా డివిజనల్ అభివృద్ధి కార్యాలయాలను ప్రభుత్వం తీసుకుని వచ్చిందని జిల్లా కలెక్టర్‌రాజకుమారి అన్నారు. గురువారం నంద్యాల పట్టణంలోని రైతునగర్‌లో డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ అభివృద్ధి శాఖలను డివిజనల్ స్థాయిలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ పరిపాలనా పరిధిలోకి తీసుకుని రావడం వలన సేవలు అందుబాటులో పెరగడమే కాకుండా గ్రామీణాభివృద్ధికి వేగం చేరుతుందన్నారు. ప్రజలకు త్వరితగతిన సేవలు, మెరుగైన పర్యవేక్షణ, పారదర్శకత పెరుగుతాయని పేర్కొన్నారు. అలాగే ఈ కార్యాలయం ద్వారా మిషన్ విభాగాల మధ్య సమన్వయం బలోపేతం కావడంతో గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు మరింత అమలవుతాయన్నారు.

## వైభవంగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం



**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణంలోని శ్రీ అమృత లింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం ఆలయ కమిటి అధ్యక్షులు మల్లేశ్వరరెడ్డి ఆధ్యర్యంలో గురువారం వైభవంగా జరిగింది. ముందుగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి అహోబిల దేవస్థానం ప్రధాన అర్చకులు వేణుగోపాలాచార్యులు అర్చక బృందం వేద మంత్రాల మధ్య పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించి వేలాది మంది భక్తులు చూస్తుండగాస్వామి అమ్మవార్లకు అర్చకులు ఎదుర్కోల నిర్వహించిన తీరు చూపరులను ఆకట్టుకుంది. ఊరేగింపుగా కళ్యాణ మండపానికి తోడుకొని వచ్చారు. కళ్యాణ మండపంలో అర్చకులు సంప్రదాయం ప్రకారం కళ్యాణం తంతు నిర్వహించారు. కళ్యాణం అనంతరం భక్తులకు నిర్వాహకులు అన్నప్రసాద వితరణ గావించారు. ఈ కళ్యాణోత్సవంలో ఆలయ కమిటి సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# శ్రీ మఠంలో సువర్ణ పల్లకీ సేవా


బంగారు పల్లకిలో ఊరేగుతున్న స్వామి వారు

**మంత్రాలయం, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో గురువారం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో గురువారం శ్రీ రాఘవేంద్ర స్వామి బృందావనం అర్చకులు జయతీర్థ స్వామి, కపిల్ స్వామి, సహాయ పిఆర్ఓ హొన్నళ్ళి, వ్యాసరాజ్ ఆచార్ ఆధ్వర్యంలో మృత్తికా బృందావనాన్ని (బంగారు) సువర్ణ పల్లకీలో ఉంచి అశేష జనవాహిని నడుమ భాజా భజంత్రీల నడుమ, మంగళవాయిద్యాల నడుమ నమో రాఘవేంద్ర నామస్మరణంతో శ్రీ మఠం ప్రాంగణంలో గురువారం ఉదయం ఘనంగా ఊరేగించారు. ప్రవచన మండపంలో బంగారు పల్లకీసేవ చేయించిన భక్తుల పేరు,గోత్ర నామాలపై సంకల్ప పూజలు నిర్వహించారు. సేవ చేయించిన భక్తులకు విశేష దర్శన భాగ్యం కల్పించారు. వీరికి శ్రీ మఠం పీఠాధిపతి శ్రీ సుభుదేంద్రతీర్థ స్వామిజీ వారు శేష వస్త్రం,పుష్ప, ఫల, మంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వాదించారు.

# ప్రభుత్వ హామీల అమలులో వేగం పెంచాలి

**– పెండింగ్ అంశాల ను పరిష్కరించాలి**



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా, కలెక్టర్ రాజకుమారి తదితరులు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** 2014 నుంచి గవర్నమెంట్ అస్యూరెన్సెస్‌కు సంబంధించిన పెండింగ్ పనులను నిర్దిష్ట గడువుల్లో పూర్తి చేయాలని లెజిస్లేటివ్ కౌన్సిల్ కమిటీ చైర్మన్ ఇసాక్‌బాషా అధికారులను సూచించారు. గురువారం నంద్యాల కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో లెజిస్లేటివ్ కౌన్సిల్ కమిటీ చైర్మన్, సభ్యులు, సంబంధిత విభాగాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో కౌన్సిల్ కమిటీ సభ్యులు కావూరు శ్రీనివాస్, ఎంవి రామచంద్రారెడ్డి, కమిషనర్లు, జాయింట్ సెక్రటరీ సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా లెజిస్లేటివ్ కౌన్సిల్ కమిటీ చైర్మన్ ఇసాక్‌బాషా మాట్లాడుతూ 2014 నుంచి ప్రభుత్వ ఆస్యూరెన్సెస్‌కు సంబంధించిన పెండింగ్ పనులను నిర్దిష్ట గడువుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. తెలుగు ప్రాజెక్ట్‌లో భాగమైన వెలుగోడు రిజర్వాయర్ పురోగతి, గతంలో ఇచ్చిన హామీల అమలు ఎంతవరకు జరిగిందనే అంశాలపై సమగ్రంగా చర్చించారు. మైనారిటీ సంక్షేమ శాఖ పరిధిలో షాదిఖానాల నిర్మాణం, దుల్హన్ పథక ప్రయోజనాల పెంపు రూ.25వేల నుంచి రూ.50వేలకు, ప్రస్తుతం రూ.1లక్షకు పెంచిన తరువాత అర్హులకు నిధుల విడుదల ఎలా జరుగుతోంది ఇంకా పెండింగ్‌లో ఉన నివేదికల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. దేవాలయాల పునర్నిర్మాణం, కొత్తపల్లి, కొలనుభారతి వద్ద ఉన్న సరస్వతి దేవాలయాల అభివృద్ధి పనులు, రుద్రకోడూరు ఆలయ స్థితి వివరాలు అడిగి తెలుసుకుంటూ దేవాదాయ శాఖ ఈ పనులకు రూ.2.70కోట్లు మంజూరు చేసినట్లు వాటి అమలు త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ దేవాదాయ శాఖ పరిధిలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

# 5న బహిరంగ వేలం

**కర్నూలు (కెఎంసి), మేజర్‌న్యూస్ :**

కెఎంసి ఫ్రైడ్ ప్లాజా వెంకట రమణ కాలనీలో మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లకు ఈ నెల 5వ తేదీన బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు నగరపాలక కమీషనర్ పి విశ్వనాథ్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. వేలంలో పాల్గొనే పాటదారులు ఆధార్, పాన్ కార్డు, బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్ , ప్రాపర్టీ డాక్యుమెంట్స్, పోడ్వేన్సి సర్టిఫికేట్‌తో పాటు సొంత చిరునామాతో అఫిడెట్ , డాక్యుమెంట్ సమర్పించి గుడ్‌విల్ మొత్తం/సెక్యూరిటీ డిపాజిట్/రెంట్ అడ్వాన్సు చెల్లించిన తర్వాత మాత్రమే వేలంలో పాల్గొనడానికి అర్హులన్నారు. ఎస్‌సి, ఎస్‌టి రిజర్వుడు కేటగిరి షాపుల వేలంలో పాల్గొనే వారు తహశీల్దార్ ప్రస్తుతం జారీ చేసిన కుల ధృవీకరణ పత్రం, ఆధార్, పాన్ కార్డులు తప్పనిసరిగా సమర్పించాలన్నారు. ధరావత్తు మొత్తం డిమాండ్ డ్రాఫ్ట్ లేక నగదు రూపంలో మాత్రమే తీసుకోబ డునని తెలిపారు. మరిన్ని వివరాలకు రెవెన్యూ అధికారి లేదా సంబంధిత అధికారులను సంప్రదించాలన్నారు.

## దళిత క్రైస్తవులకు సహాయ సహకారం అందిస్తాం

**– జై భీమ్ ఎమ్మార్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి**

**మంత్రాలయం రూరల్, మేజర్‌న్యూస్ :** దళిత క్రైస్తవులకు తన శక్తి మేరకు సహాయ సహకారం అందిస్తానని జై భీమ్ ఎమ్మార్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమన్న మాదిగ పేర్కొన్నారు. గురువారం గోనెగండ్ల మండలం చిన్న నెలటూరు గ్రామంలో నిర్మిస్తున్న చర్చి నిర్మాణానికి రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ ఆర్థిక సహాయాన్ని ఆ గ్రామ సంఘ పెద్దలు హరీష్, పరుశురాం, మోసే నరసింహులు, ప్రభుదాస్, వెంకటేష్, మాణిక్యంకు అందజేశారు. ఈ ఆర్థిక సహాయం అందించిన ఆయనకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఆదాము, సురేష్, యోహాన్, తదితరులు పాల్గొన్నారు.

**6న విద్యుత్ అదాలత్ ను**

## సద్వినియోగం చేసుకోండి

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్:** ఎమ్మిగనూరు డివిజన్ పరిధిలో డిసెంబర్ 6వ తేదీన విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక విద్యుత్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు ఎమ్మిగనూర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విజయ్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మిగనూరు డివిజన్ పరిధిలోని మంత్రాలయం సబ్ డివిజన్ ఎమ్మిగనూరు సబ్ డివిజన్, గూడూరు సబ్ డివిజన్ పరిధిలోని వినియోగదారులు ఈ వేదికను ఉపయోగించుకోవాలన్నారు. తమ సమస్యను లిఖితపూర్వకంగా తెలియపరచి పరిష్కరించుకోగలరు కోరారు. ఈ కార్యక్రమంకి రిటైర్డ్ జడ్జి శ్రీనివాస ఆంజనేయ మూర్తి, ఆర్థిక సభ్యుడు జి మధు కుమార్ సాంకేతిక సభ్యుడు ఏ. శ్రీనివాస బాబు స్వతంత్ర సభ్యురాలు డబ్ల్యు విజయలక్ష్మి, ముఖ్య అతిథులుగా హాజరవుతరని తెలిపారు. ఈ కార్యక్రమం మధ్యాహ్నం మూడు గంటల నుండి 5 గంటల వరకు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ విద్యుత్ శాఖ ఏఈ ప్రసన్న ఆంజనేయులు పాల్గొన్నారు.

# షిరిడిసాయి ఆలయంలో మంత్రి బీసీ ప్రత్యేక పూజలు

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్‌:** పట్టణ సమీపంలోని నూతన షిరిడీ సాయిబాబా ఆలయంలో రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి బీసీ. జనార్ధన్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం దత్తాత్రేయ జయంతిని పురస్కరించుకొని సాయిబాబా ఆలయంలో జరుగుతున్న వేడుకలకు హజరైన మంత్రి బీసీ.జనార్ధన్‌రెడ్డిని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్, ఆలయ కమిటి చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డితోపాటు కమిటీ సభ్యులు చాటకొండ శ్రీనివాసులు, కందుకూరు పార్థు, ఆలా మల్లికార్జునరెడ్డిలు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. అనంతరం మంత్రి బీసి.జనార్ధన్‌రెడ్డి సాయిబాబాను దర్శించుకొని పూజాకార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డోన్ నియోజకవర్గం టిడిపి యువనేత ధర్మవరం మన్నె గౌతమ్‌రెడ్డి, మాజీ ఎంపిపి ఆర్‌ఈ.రాఘవేంద్ర, రాష్ట్ర బెస్త కార్పోరేషన్ డైరెక్టర్ ప్రజావైద్యశాల



సాయిబాబాకు ప్రత్యేక పూజలు చేస్తున్న మంత్రి బీసి.జనార్ధన్‌రెడ్డి

బెస్త మల్లికార్జున, రాష్ట్ర టిడిపి ఎస్‌సి సెల్ అధికార ప్రతినిధి గంధం శ్రీనివాసులు, చక్రపాణిగౌడ్, యాపదిన్నె సర్పంచ్ రామిరెడ్డి, గండకోట రామసుబ్బయ్య, సిటీకేబుల్ కిరణ్, మురళీ, శేఖర్‌గౌడ్, బోయ వీరాంజి, చిన్నకాంత్, నీలం ప్రభాకర్, సీసంగుంతల బబ్బుయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాల కరపత్రాలు ఆవిష్కరించిన టీజీ వెంకటేష్



కరపత్రాలను ఆవిష్కరించిన రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** నగరంలో సంకల్‌బాగ్‌లో తుంగభద్ర నది తీరాన వెలసిన హరిహర క్షేత్రం వార్షిక బ్రహ్మోత్సవాల కరపత్రాలను రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 19వ తేదీ నుండి 11రోజుల పాటు వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగుతాయన్నారు. గత 20సం॥లుగా ఇక్కడ వార్షిక బ్రహ్మోత్సవాలు పండితుల ఆద్వర్యంలో నిర్వహిస్తున్నారన్నారు. ఈ దేవాలయం 40ఏళ్ల క్రితం బ్రాహ్మణుల కొరకు నిర్మించారని తెలిపారు. దేవాలయం నిర్మించిన ముహూర్తవేళ విశేషం కానీ, స్థల మహత్యం కానీ ఇక్కడ బ్రహ్మోత్సవాలు మొదలు పెట్టినప్పటి నుంచి అద్భుత దృశ్యాలు ఆవిష్కృతం అవుతున్నాయని అన్నారు. అందులో భాగంగా బ్రహ్మోత్సవాల ప్రారంభం రోజున ధ్వజారోహణ సందర్భంగా, చివరిరోజున ఉత్సవ విగ్రహాలకు చక్రస్నానం సందర్భంగా గరుడ పక్షులు వచ్చి ఈ ప్రాంతంలో మూడుసార్లు ప్రదక్షిణ చేసి వెళ్తాయన్నారు. ఆ భగవంతుడి అనుగ్రహంతో ఇటువంటి అద్భుతాలు ఆవిష్కృతం అవుతున్నాయని టీజీ వెంకటేష్ తెలిపారు. ఈ బ్రహ్మోత్సవాల్లో ప్రజలందరు భాగస్వాములై దేవుని అనుగ్రహానికి పాత్రులవ్వాలని ఆయన కోరారు. అలాగే హరిహర క్షేత్రాన్ని ఆధునికరించేందుకు తనవంతుగా సంపూర్ణ సహాయం అందిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర బ్రాహ్మణ సంఘం నాయకులు దుర్గాప్రసాద్, శ్రీధర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# తెలుగుజాతికి వరం ఘంటసాల

**కర్నూలు కల్చరల్, మేజర్‌న్యూస్ :** అమర గాయకులు, పద్మశ్రీ ఘంటసాల తెలుగు జాతికి దేవుడిచ్చిన వరమని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. గురువారం టీజీవి కళాక్షేత్రం ఆద్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఘంటసాల జయంతి సందర్భంగా ముందుగా ఘంటసాల చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రదోహనం చేశారు. గాయనీ, గాయకులు అఖిల, డాక్టర్ డి.ఏ మిత్ర, శ్రీనివాసులు బృందం సంగీత కచేరి జరిగింది. ఈ కార్యక్రమానికి రవీంద్ర విద్యాసంస్థల డైరెక్టర్ జి పుల్లయ్య, ఘంటసాల గాన కళా సమితి అధ్యక్షులు బిఎస్ రావు, ప్రముఖ వైద్యులు డబ్ల్యూ సీతారాం, టీజీవి కళాక్షేత్రం అధ్యక్షులు పత్తి ఓబులయ్య, కన్వీనర్ ఇనాయతుల్లా, మహమ్మద్ మియా, కార్యదర్శి యాగంటి ఈశ్వర్ పాల్గొన్నారు. అంతకుముందు మాస్టర్ జూనియర్ కాలేజీ విద్యార్థులు రఘుకుల తిలక పాటకు కోలాటం చేశారు. అనంతరం గాయనీ, గాయకులను టీజీ వెంకటేష్ సత్కరించి మాట్లాడుతూ టీజీవి కళాక్షేత్రంలో కళాకారులకు ఉచితంగా



మాట్లాడుతున్న రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్

కార్యక్రమాలు ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం కల్పించామన్నారు. కళాకారుల అభివృద్ధి కోసం టీజీవి కళాక్షేత్రం నిరంతరం కృషి చేస్తుందన్నారు.

**అలరించిన సంగీత విభావరి :** ఘంటసాల, సుశీల పాటలను గాయనీ, గాయకులు డిఏ మిత్ర అఖిల సుశీల ఆడవే జలకమ్ములాడవే, తెలిసిందిలే, అహో ఆంధ్రభోజ, ఈ జీవన తరంగాలలో వంటి అనేక గీతాలను ఆలపించి ప్రేక్షకులను మైమరిపించారు. కార్యక్రమంలో కోశాధికారి రామస్వామి, కెవి రమణ, బి శ్రీకాంత్ పాల్గొన్నారు.

# రమణీయం.. శ్రీమార్లబండ ఆంజనేస్వామి రథోత్సవం

**– పూజలందుకున్న ఆంజనేయస్వామి – మొట్టమొదటి రథోత్సవం**



కన్నుల పండుగగా రథోత్సవం

**కోసిగి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని సజ్జలగుడ్డం గ్రామపొలాల్లో వెలసిన శ్రీమార్లబండ ఆంజనేస్వామి రథోత్సవం గురువారం కన్నుల పండుగగా, రమణీయంగా జరిగింది. ప్రతి సంవత్సరం మొట్టమొదటిగా డివిజన్ పరిధిలో రథోత్సవం ప్రారంభమయ్యేది ఈ మార్లబండ ఆంజనేస్వామి రథోత్సవం. తరువాత అర్లబండ, ఎమ్మిగనూరు నీలకంఠేశ్వ, శ్రీరేణుక యల్లమ్మ రథోత్సవం ఇలా రథోత్సవాలు ప్రారంభమవుతాయి. ఈ సందర్భంగా సజ్జలగుడ్డం గ్రామంలో బుధవారం రాత్రి నుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు శ్రీరాములు, గోపాలస్వామి, రాఘవేంద్రస్వామి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. కుంకుమార్చన, కలశాభిషేకం, ఆకు



కుంబాభిషేకలాతో ఊరేగింపుగా వస్తున్న దొరలు

పూజ, మహామంగ ళారతితోపాటు స్వామివారికి ప్రత్యే క పూలంకరణ వంటి పూజలు నిర్వహించారు. అనంతరం సజ్జలగుడ్డం మేటి గౌళ్ళు మల్లికార్జునరెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి వారి కుటుంబం నుండి కుంభాభిషేకాలు అలాగే దేవాలయ వంశపార్యంపర అధ్యక్షులుగా కొనసాగుతున్న దొర్ల వంశీకులు అయిన మురళీకృష్ణంరాజ్‌దొర, రాజశేఖర్‌దొర వారి ఆధ్వర్యంలో కుంభాభిషేకం ఊరేగింపుగా వచ్చి స్వామివారికి నైవేద్యాన్ని సమర్పించారు. అనంతరం స్వామివారి రథోత్సవంనులాగి సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈరథోత్సవానికి వైకాపా నాయకులు, తెలుగుదేశం నాయకులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ రథోత్సవంలో ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరుగకుండా యస్ఐ రమేష్‌రెడ్డి బందోబస్తు చేపట్టారు.

# భక్తి శ్రద్ధలతో దత్త జయంతి మహోత్సవం

**– ప్రత్యేక అలంకారంలో దత్తాత్రేయ స్వామి**

**– సాయిబాబా ఆలయంలో దత్తాత్రేయ స్వామికి ప్రత్యేక పూజులు**

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సరం మార్గశిర పౌర్ణమి గురువారం శ్రీదత్తాత్రేయ స్వామి జయంతిని పురస్కరించుకొని అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. దత్తాత్రేయ అవతారుడైన శ్రీషిర్డి సాయి బాబా ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక అలంకారాలు చేసి పూజ మహోత్సవాలనుకన్నుల పండుగా నిర్వహించారు.



దత్తాత్రేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మహిళలు

దత్తజయంతి సందర్భంగా ఉదయం 6 గంటలకు కాకడ హారతి, ఉదయం 7.30 గంటలకు గణపతిపూజ, దత్త అంశయైన సాయిబాబాకు నవివిధ అభిషేకాలు, పుష్పార్చన, నైవేద్యములు, మహా మంగళహారతులు, తీర్థ ప్రసాదాల వితరణ గావించారు. ఉదయం 8.30 గంటలకు శ్రీదత్తాత్రేయస్వామి వారికి భక్తులచే దత్త ప్రదక్షణలు చేశారు. ఉదయం 10.30 గంటలకు శ్రీసత్యసాయి వ్రతము నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటలకు మధ్యాహ్నాహారతి, అన్నప్రసాద వితరణ, సాయంత్రం 6.15 గంటలకు సాయం సంధ్యా హారతి, 7.30గంటలకు సాయిబాబాకు పల్లకిసేవ, రాత్రి 9 గంటలకు శేజా హారతి లాంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో దత్తాత్రేయ స్వామి జయంతి మహోత్సవ వేడుకల్లో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ఎల్లార్తిలో ఘనంగా భక్తకనకదాసు విగ్రహ ప్రతిష్ఠాపన



విగ్రహ అవిష్కరణ చేస్తున్న నాయకులు

**హొళగుంద,మేజర్‌న్యూస్‌:** హొళగుంద మండలం ఎల్లార్తి గ్రామంలో భక్తకనకదాసు విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం గురవారం ఘనంగా జరగింది.కురువ కులస్థుల ఆరాధ్యదైవం భక్తకనకదాసు విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి కురువ సంఘాల నాయకులు,టీడీపీ రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్, సింగల్ విండో చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, నాయకులు,ఈడిగ గోవిందగౌడ్,వైసీపీ రాష్ట్ర నాయకురాలు శశికళ,కురవ సంఘం రాష్ట్ర నాయకుడు పెద్దహరివాణం దేవేంద్రప్ప,వివిధ పార్టీ నాయకులు హజరైయ్యారు, భక్తకనకదాసు చరిత్రను,ఆయన సేవలను గుర్తు చేస్తు వక్తులు ప్రసంగించారు.ఆయన సేవామార్గంలొ నడవాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో దర్గన్న,కురువ సంఘాల మండల నాయకులు కార్యకర్తలు,కులస్తులు పాల్గొన్నారు.

# ఫ్లైఓవర్ ఏర్పాటు చేయాలని మంత్రి బి.సిని కోరిన రంగాపురం గ్రామస్తులు

**బనగానపల్లెమేజర్,న్యూస్‌:** గురువారంనాడు డోన్ పర్యటన ముగించుకొని తిరిగి వస్తున్న రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డిని బేతంచెర్ల మండలంలోని ఆర్.ఎస్ రంగాపురం గ్రామస్థులు కలిశారు. జాతీయ రహదారిపై తరచు ప్రమాదాలు జరుగుతున్న క్రమంలో ఫ్లైఓవర్ మంజూరు చేయాలని గ్రామస్థులు మంత్రికి వినతీపత్రం అందజేశారు. ఈ అంశంపై అధికారులతో చర్చించి సమస్యను పరిష్కరిస్తానని మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి హామి ఇచ్చారు.



అధికారులతో చర్చిస్తున్న మంత్రి బి.సి

# జిల్లా స్థాయి బాడీబిల్డింగ్‌లో నంద్యాల హుస్సేన్ ప్రతిభ



పతకాలతో హుస్సేన్, జిమ్ సభ్యులు

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** తిరుపతిలో నిర్వహించిన జిల్లా స్థాయి బాడీ బిల్డింగ్, మెన్స్ ఫిజిక్ పోటీలలో నంద్యాలకు చెందిన హుస్సేన్ అత్యుత్తమ ప్రతిభ కనబర్చి రెండు విభాగాలలో విజయం సాధించినట్లు జిమ్ సభ్యులు అబిద్, జిక్రియలు గురువారం తెలిపారు. బాడీ బిల్డింగ్ కేటగిరిలో 1వ స్థానం గోల్డ్ సాధించి రూ.5వేల నగదు బహుమతిని పొందారన్నారు. మెన్స్ ఫిజిక్ కేటగిరిలో 2వ స్థానంలో నిలిచి సిల్వర్ సాధించి రూ.2,500 నగదు బహుమతిని అందుకున్నట్లు తెలిపారు. హుస్సేన్ మాట్లాడుతూ ఇండియన్ వేల్నెస్ జిమ్‌లో శిక్షణ పొంది నంద్యాల తరుపున జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొని విజయం సాధించడం ఆనందంగా ఉందన్నారు. కృషి, క్రమ శిక్షణ, కఠోర శ్రమ ఫలితంగానే ఈ విజయాలు సాధ్యమయ్యాయని తెలిపారు. అలాగే రాష్ట్ర, జాతీయ స్థాయిలో కూడా విజయాలు సాధించాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. జిమ్ సభ్యులు నూరుల్లా, హనీఫ్, నబీ, తదితరులు పాల్గొన్నారు.

# మెగా పిటిఎం 3ఓకు ఎమ్మెల్యేకు ఆహ్వానం

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్:** మెగా పిటిఎం 3ఓకు ముఖ్యఅతిధిగా హాజరు కావాలని ఎమ్మెల్యే బాలనాగిరెడ్డికి ఆహ్వానం పత్రిక అంద జేశారు. గురువారం మండల పరిధిలోని ఎమ్మెల్యే స్వగ్రామమైన రాంపురంలోని ఆయన స్వగృహంలో ఆయన్ను కలుసుకొని సమావేశ నిర్వాహణపై వివరించారు. మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామ సమీపంలో ఉన్న ఏపి మోడల్‌స్కూలులో ప్రభుత్వ, ఏయిడెడ్ పాఠశాల, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో హాజరవుతారని ఏపి మోడల్ స్కూలు ప్రిన్సిపల్ ఆశోక్ నాయక్ తెలిపారు. ఎమ్మెల్యే వస్తామని చెప్పారని పేర్కొన్నారు. ఎమ్మెల్యేను ఆహ్వానించిన వారిలో మోడల్ స్కూలు సిబ్బంది ప్రసాద్, షరీఫ్, వలి, సోమలింగం ఉన్నారు.

# ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపిన దివ్యాంగుల సంక్షేమ సంఘం

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇంద్రధనస్సు పేరుతో దివ్యాంగులకు ఏడు వరాలు ప్రకటించినందుకు ధన్యవాదాలు తెలిపేందుకు నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం, సంఘం కార్యాలయంలో గురువారం అభినందన కార్యక్రమం నిర్వహించారు. నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు రమణయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు, తెలుగు దేశం పార్టీ నాయకులు డాక్టర్ రవి కృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని దివ్యాంగులతో కలిసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు



తెలియజేసారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ,రమణయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మూడు వేల రూపాయలు ఉన్న పెన్షన్ 6000 కు పెంచి దివ్యాంగుల సంక్షేమానికి సహకరించారని, ఇప్పుడు ఇంద్రధనస్సు పేరుతో ప్రత్యేకంగా దివ్యాంగుల సమగ్ర అభివృద్ధికి ఏడు వరాలు ప్రకటించడం హర్షనీయమన్నారు. దివ్యాంగుల సంక్షేమానికి అభివృద్ధికి బాటలు పరచిన కూటమి ప్రభుత్వానికి,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ లకు,నంద్యాలలో జరిగిన ప్రపంచ దివ్యాంగుల దినోత్సవంలో దివ్యాంగుల సంక్షేమానికి కృషి చేస్తామని ప్రకటించిన రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్ కు నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం,జిల్లా పారా స్పోర్ట్స్ సంఘం తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవి కృష్ణ, రమణయ్యలతో పాటు సంఘం ప్రధాన కార్యదర్శి రాములింగం, ఉపాధ్యక్షులు సుబ్బారెడ్డి,వెంకటరావు, నిర్వాహక కార్యదర్శి మధు కుమార్, కార్యాలయ కార్యదర్శి మధు, కార్యవర్గ సభ్యులు మహాలక్ష్మమ్మ, చంద్రకళ పాల్గొన్నారు.

# బాల్య దశలో వచ్చే మూర్ఛ వ్యాధికి శాశ్వత చికిత్స

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** నవజాత శిశువులు బాల్య దశలో అసాధారణంగా వచ్చే ఫిట్స్(మూర్ఛ)ను పూర్తిస్థాయిలో సర్జరీ ద్వారా నయం చేయవచ్చని హైటెక్ యశోద హాస్పిటల్ డాక్టర్ సాగరి గుళ్లపల్లి, సీనియర్ కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్ అండ్ ఎపిలెప్టాలజిస్ట్ గురువారం నగరంలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మందులకు లొంగని మూర్ఛతో బాధపడుతున్న రెండేళ్ల బాలుడు మాస్టర్ అభినవ్ రెడ్డికి క్లిష్టమైన మెదడు శస్త్ర చికిత్స చేసి విజయవంతంగా చికిత్స అందించామన్నారు. 18నెలల వయసు నుండే ఆ చిన్నారికి ప్రతిరోజు (మూర్ఛ) ఫిట్స్ వస్తూ ఉండేవి, ఇవి అతని అభివృద్ధిని, రోజువారి జీవితాన్ని తీవ్రంగా ప్రభావితం చేశాయన్నారు. డా. సాగరి గుళ్లపల్లి, సీనియర్ కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్ అండ్ ఎపిలెప్టాలజిస్ట్ నేతృత్వంలో డాక్టర్ రవీందర్ గౌడ్ జంగంపల్లి, కన్సల్టెంట్ పీడియాట్రిషియన్ అండ్ నియోనాటాలజిస్ట్, డా.బాలరాజా శేఖర్ చంద్రయ్య, సీనియర్ కన్సల్టెంట్ న్యూరో అండ్ సైన్స్ సర్జన్‌తో కూటిన బహుళ విబాగాల వైద్య బృందం ఈ చికిత్సలో పాలుపంచుకుంది. యశోద హాస్పిటల్స్




సీనియర్ కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్ అండ్ ఎపిలెప్టాలజిస్ట్

అధునాతన న్యూరాలజి, పీడియాట్రిక్ న్యూరోసర్జరీలో అగ్రగామిగా ఉంటూ, ధృడమైన, బహుళ-విభాగాల పద్ధతితో సంక్లిష్టమైన మెదడు పరిస్థితులకు అత్యుత్తమ చికిత్సలను అందిస్తూ వస్తుందని తెలిపారు.

# విభిన్న ప్రతిభావంతుల వారోత్సవాల వేడుకలు

**కృష్ణగిరి,మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన కృష్ణగిరి గ్రామంలో అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ప్రగతి సమైఖ్య నిర్వాహణ సారధ్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పత్తికొండ మార్కెట్‌యార్డు ఛైర్మెన్ ఎస్.కె నబీ సాహెబ్ ,మండల తహసీల్దార్ ఎం.రాజేష్,టీడీపీ సీనియర్ నాయకులు కటారుకొండ మద్రిశ్రీరాములు,మండల టీడీపీ అధ్యక్షులు పి.దామోదర్ నాయుడు ప్రధాన కార్యదర్శి మాధాపురం యూ.గురుస్వామి నాయకులు బోయబొంరాళ్ళ రఫి,ఎపిఎం మహేష్,పాల్గొన్నారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ వైకల్యం వారి ప్రతిభకు అడ్డు కాకుడదని అన్నారు.వారిలో ఆత్మ విశ్వాసం పెంపొందించి ముందుకు కొనసాగేలా మనమందరం చేయూత ఇవ్వాలని పేర్కొన్నారు.అంతకు ముందుగా గ్రామంలో దివ్యాంగుల హక్కుల పై నినాదాలు చేస్తూ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి



మానవహారం చేశారు.సెక్రెడ్ ఏరియా కో ఆర్డినేటర్ శివశంకర్ మారుతీ ప్రసాద్,మండల సమైఖ్య అధ్యక్షులు రాజేంద్ర వీరేషమ్మ, రాజు బాలకుళాయమ్మ,హనుమంతు, ఉరుకుందమ్మ,ఈశ్వరయ్య, మహేశ్వరీ, గిడ్డయ్య, ధనుంజయ,రాజయ్య,రంగడు మండలంలోని దివ్యాంగులు పాల్గొన్నారు.

# సమయపాలన పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలి

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ కార్యాలయాల్లో పని చేసే ఉద్యోగులు సమయపాలన పాటించడం లేదని ఉదయం 10 గంటలకు రావాల్సిన అధికారులు 12 గంటలైనా కార్యాలయాలకు రావడం పిజిఆర్ఎస్‌కు సైతం అధికారులు హాజరుకావడం లేదని వీరిపై చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రమేష్‌బాబు డిమాండ్ చేశారు. ఈ విషయంపై గురువారం తహశీల్దార్ చంద్రశేఖర్‌కు



తహశీల్దార్‌కు ఫిర్యాదు చేస్తున్న సిపిఐ నాయకులు

ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ అధికారులు సమయపాలన పాటించకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. నేషనల్ సీడ్ ఫారమ్, కెసి కెనాల్, ఆయా శాఖల అధికారులు హాజరుకావడం లేదని అన్నారు. అధికారులు సమయపాలన పాటించకపోతే సిపిఐ ఆధ్వర్యంలో కార్యాలయాల ముందు ధర్నా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మక్బుల్ బాషా, మండల నాయకులు రాజు, పుల్లయ్య, దేవరాజ్, సలీమ్, తిరుపతయ్య, పాల్గొన్నారు.

# పీఎంఏవై 2.0 సంబంధించి ఆళ్లగడ్డకు 78 ఇండ్లు మంజూరు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :**

పీఎంఏవై 2.0 అర్బన్ కు సంబంధించి ఆళ్లగడ్డకు 78 ఇండ్లు మంజూరయ్యాయని గృహ నిర్మాణ శాఖ అధికారి పిడి శ్రీహరి గోపాల్ తెలిపారు. ఆళ్లగడ్డ అర్బన్ సచివాలయాలకు సంబంధించిన వివిధ దశల లో ఉన్న ఇళ్లను పరిశీలించి లబ్దిదారులకు మంజూరు ఉత్తర్వులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ డి ఈ విజయ బాబు, ఏఈ చిన్న కొండయ్య, వర్క్ ఇన్స్పెక్టర్ హరికృష్ణ, వార్డ్ అమినిటీ సెక్రటరీ యశ్వంత్, డీఈవో ఇలియాస్ అధికారులు పాల్గొన్నారు.



శాంక్షన్ లెటర్స్ అందజేస్తున్న గృహ నిర్మాణ శాఖ అధికారి పిడి శ్రీహరి గోపాల్

# విద్యుత్ సమస్యల పరిష్కారానికి విద్యుత్ అదాలత్‌ను వినియోగించుకోండి

## ఏపిఎస్‌పిడిసిఎల్ కర్నూలు డివిజన్ ఈఈ టి.శేషాద్రి

**వెల్దుర్తిరూరల్, మేజర్ న్యూస్:** వెల్దుర్తి విద్యుత్ కార్యాలయం నందు నేడు 5వ తేది నిర్వహించబోయే విద్యుత్ అదాలత్ కార్యక్రమాన్ని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకొని విద్యుత్ సమస్యలు ఏవైనా ఉంటే పరిష్కరించుకోవచ్చని ఏపిఎస్‌పిడిసిఎల్ కర్నూలు డివిజన్ ఈఈ టి.శేషాద్రి కోరారు. గురువారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఈనెల 5వ తేది శుక్రవారం 44వ జాతీయ రహదారి పక్కన ఉన్నటువంటి వెల్దుర్తి విద్యుత్ కార్యాలయం నందు మద్యాహ్నం 3:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు విద్యుత్ సమస్యల పరిష్కారం కొరకు ప్రత్యేక విద్యుత్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి చైర్‌పర్సన్ రిటైర్డ్ జడ్జి వి.శ్రీనివాస ఆంజనేయమూర్తి, ఆర్థిక సభ్యుడు జి.మధుకుమార్, సాంకేతిక సభ్యుడు ఏ.శ్రీనివాసబాబు, స్వతంత్ర్య సభ్యురాలు డబ్ల్యు విజయలక్ష్మిలు ముఖ్య అతిధులుగా హాజరౌతారన్నారు. కావున క్రిష్ణగిరి, వెల్దుర్తి మండలాల పరిధిలోని విద్యుత్‌వినియోగదారులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని విద్యుత్ సమస్యలను లిఖిపూర్వకంగా తెలియజేసి పరిష్కరించుకోవాలని సూచించారు.

# ఎల్లార్తిలో అంబేద్కర్ విగ్రహంపై పేడ వేసిన వారిని శిక్షించండి

**హొళగుంద,మేజర్‌న్యూస్:** హొళగుంద మండలం ఎల్లార్తి గ్రామంలోని బస్టాండ్ లో ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహంపై గుర్తు తెలియని వ్యక్తులు పేడ వేసి అవమానం పరిచారని కారకులను వెంటనే పట్టుకుని శిక్షించాలని ఎమ్మార్పీఎస్, దళిత సంఘాల నాయకులు గురవారం హొళగుందలో ఆందళన కార్యక్రమం



స్థానిక అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

చేపట్టారు.స్థానిక తహశీల్దార్ కార్యలయం ముందు,అంబేద్కర్ విగ్రహం ముందు ఒదోళన చేశారు.ఎల్లార్తి గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం ముందు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి,పార్టీలో వివిధ హోదా కలిగిన నాయకులు నిరసన కార్యక్రమం చేశారుభారత .రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహంపై పేడ వేసిన వారిని వెంటనే పట్టుకుని వారిని కఠినంగా శిక్షి ంచాలని పోలీసు అధికారులను కోరారు.

# మహానందీశ్వరుని సన్నిధిలో ఎమ్మెల్సీల పూజలు



ఎమ్మెల్సీలను ఆశీర్వదిస్తున్న వేద పండితులు

**మహానంది, మేజర్‌న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన మహానందిలో ఎమ్మెల్సీలు ఎంవి రామచంద్రా రెడ్డి, కావూరు శ్రీనివాస్ లు పూజలు నిర్వహించారు. గురువారం క్షేత్రానికి వచ్చిన వీరికి ఆలయ మర్యాదలతో ఏఈఓ మధు, ఆలయ ఇన్‌స్పెక్టర్ మల్లయ్యలు స్వాగతం పలికారు. అనంతరం వారు శ్రీ కామేశ్వరీ సమేత మహానందీశ్వర స్వామి వార్లకు అభిషేకార్చన పూజలు నిర్వహించారు. వేద పండితులు ఆశీర్వదించి తీర్ధప్రసాదాలు అందజేయగా అధికారులు శేషవస్త్రంతో సత్కరించారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సర్టిఫికెట్ కోర్సు ప్రారంభం

**బనగానపల్లెరూరల్‌మేజర్,న్యూస్:**

బనగానపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు భౌతిక శాస్త్రశాఖ ఆధ్వర్యంలో ప్రాథమిక ఎలక్ట్రానిక్ భాగాలు అనే అంశంపైన సర్టిఫికేట్ కోర్సు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. లలిత అద్యక్షతన వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి




సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్

తప్పకుండా ఒక సర్టిఫికేట్ కోర్సు చేయాలని సూచించారు. ప్రస్తుతం అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీ రంగంలో విద్యార్థులు భాగస్వాములు కావాలంటే అన్ని సబ్జెక్టులపై అవగాహన ఏర్పరచుకోవాలని తెలిపారు. విద్యా సంబంధిత నైపుణ్య రంగాలలో చురుగ్గా పాల్గొని కళాశాలకు మంచి పేరు తీసుకొని రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోర్సు కోఆర్డినేటర్ ఎన్. ఉమామహేశ్వర రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ మహమ్మద్ గౌస్, జె. వసుంధరమ్మ, ఫాతిమాబి, మాధవి, ఆంజనేయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రేడ్-3 పంచాయతీ కార్యదర్శిగా రాజశేఖర్‌గౌడ

★ సన్మానించిన ఎంపిడిఒ గ్రామ కార్యదర్శులు

**హొళగుంద,మేజర్‌న్యూస్:** హొళగుంద మేజర్ గ్రామ పంచాయతీ కార్యలయంలో జూనియర్ ఆసిస్టెంట్ (ఎఫ్‌ఏసి) పంచాయతీ కార్యదర్శిగా పని చేస్తున్న బళ్లారి రాజశేఖర్‌గౌడ గ్రేడ్-3 పంచాయతీ కార్యదర్శిగా పదోన్నతి పోందారు. ఈ సందర్బంగా గురవారం మండల పరిషత్ కార్యలయంలో ఎంపిడిఒ విజయలలిత,



రాజశేఖర్‌గౌడను సత్కరిస్తున్న ఎంపిడిఒ,గ్రామ కార్యదర్శులు

ఈఓపిఆర్డీ చక్రమర్తి,గ్రామ పంచాయతీ కార్యదర్శులు రంగస్వామి,నాగరాజు, రాజ్‌కుమార్,నాగరాజు, ఉమామహేశ్వరి, లోకేశ్,మండల పరిషత్ సిబ్బంది గోవిందు,బసవ, శేక్షావలి పదోన్నతి పోందిన రాజశేఖర్‌గౌడకు శాల్వను కప్పి పూలమాలను వేసి ఘనంగా సత్కరించారు.ఎంపిడిఒ మాట్లాడుతు మేజర్‌గ్రామ పంచాయతీలో ఏడు సంవత్సర కాలంలో పనిచేస్తూ గ్రామ ప్రజలకు ఎల్లావేళలా అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ గ్రామంలోని అలుపేరగని సేవలను అందించారని కొనియాడారు.ఉద్యోగ పూర్తీ కాలం నాటికి ఇలాంటి ఉన్నత పదోన్నతి పదవులను మరెన్నో పోందాలని ఆకాంక్షించారు.తోటి గ్రామ కార్యదర్శులు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

సూర్య www.suryaa.com



# డిఆర్ఓ తీరుపై రాష్ట్ర డైరెక్టర్ల మండిపాటు

**కర్నూలు, మేజర్‌న్యూస్ :**
కర్నూలు జిల్లా రెవెన్యూ శాఖ అధికారి వెంకట నారాయణమ్మ తీరుపై రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు అసహనం వ్యక్తం చేస్తూ జిల్లా కలెక్టర్ డా.ఏ సిరి, జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్‌లకు గురువారం ఫిర్యాదు చేశారు. ప్రోటోకాల్ నిబంధనల ప్రకారం రాష్ట్ర జిల్లా స్థాయి ప్రభుత్వ కార్య క్రమాలకు ఆయా కార్పొరేషన్ డైరెక్టర్లకు సమాచారం, ఆహ్వానాలు అందించడంలో పూర్తి నిర్లక్ష్యం వహిస్తున్నారని, శిలాఫలకాలపై పేర్లు, హోదాలు ముద్రించడం కూడా మరిచారని ఈ నిర్లక్ష్యానికి తమకు తగిన సమాధానం ఇవ్వాలని లేదంటే రాష్ట్ర స్థాయిలో ఈ అంశాన్ని ముందుకు తీసుకెళ్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తోళ్ల మంజునాథ్, బోయ మురళీ నాయుడు, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్లు మహేష్ నాయుడు, పౌరసరఫరాల శాఖ కార్పొరేషన్ డైరెక్టర్ పిబివి సుబ్బయ్య, శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ పి విజయ్ కుమార్, నాయిబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ నగరూరు రాఘవేంద్ర, రాష్ట్ర ఎడ్యుకేషనల్ బోర్డు డైరెక్టర్ పాల్గొన్నారు.


జెసికి ఫిర్యాదు చేస్తున్న డైరెక్టర్లు

## రేషన్‌కార్డుదారులకు రాగులు, చక్కెర పంపిణీ



**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :**
నంద్యాల జిల్లాలో తెల్లరేషన్ కార్డుదారులకు డిసెంబర్ నెల నుంచి ప్రజా పంపిణీ వ్యవస్థలో బియ్యం, పంచారతో పాటు రాగులు కూడా ప్రతికార్డుదారునికి 3కిలోల బియ్యంకు బదులుగా 3కేజీల రాగులు పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కార్తీక్ తెలిపారు. కార్డుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## జీడీపీ ఎడవ కాలువకు నీటిని విడుదల చేసిన జాయింట్ కలెక్టర్


నీటిని విడుదల చేస్తున్న జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** గాజులదిన్నె ప్రాజెక్టు ఎడవ కావుల కింద ఉన్న ఆయ కట్టు భూములలో రబీ సీజన్లో పంటలు సాగు చేసుకునేందుకు గాను గురువారం జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ ఎడవ కాలువ నీటిని విడుదల చేశారు. నీటి విడుదల పూజా కార్యక్రమంలో జీడీపీ సాగునీటి సంఘం అధ్యక్షుడు మల్లికార్జున గౌడ్, మండల టీడీపీ కన్వీనర్ తిరుపత య్యానాయుడు పాల్గొన్నారు. ఎడవ కాలువ ద్వారప్రస్తుతం రైతుల అవసర నిమిత్తం 30 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ఎడవ కాలువ కింద 3,500 ఎకరాలు సాగు కావాల్సి ఉంది. అయితే ఈ ఏడాది దాదాపు 1300 నుంచి 1400 ఎకరాల లోపు సాగు కావచ్చునని అధికారులు తెలుపుతున్నారు. అనంతరం జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ ప్రాజెక్టులో ఎన్ని టీఎంసీల నీరు ఉన్నది. ఎన్ని ఎకరాలకు సాగు నీరు అందించవచ్చును ప్రాజెక్టు కింద ఉన్న తాగునీటి పథకాలు ఎన్ని ఎన్ని వేల ఎకరాలు ప్రాజెక్టు విస్తరించి వున్నది అని ఏఈ మహమ్మద్ ఆలీని అడిగి తెలుసుకున్నారు. ఆయకట్టు రైతులకు రబీ సీజన్లో సాగునీటి సమస్య రాకుండు చూడాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజేశ్వరి, ఉగ్రనరసింహుడు, హెచ్ కైరవాడి సహాకార సంఘం అధ్యక్షుడు తిమ్మారెడ్డి, రాజేష్, టీడీపీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించిన మంత్రి బి.సి

**బనగానపల్లెమేజర్,న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కారం కోసం వచ్చిన వినతులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారంనాడు బనగానపల్లె మంత్రి క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి పలు విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధితుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరిత గతిన సమస్యలను పరిష్కరిస్తామని హామి ఇచ్చారు. న్యాయబద్దంగా ఉన్న సమస్యల విషయంలో సంబంధిత అధికారులతో అక్కడికక్కడే ఫోన్‌లో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. ఎక్కువగా రెవెన్యూ సమస్యలు, ఫింఛన్‌లు, ఉద్యోగ ఉపాధి అవకాశాల వంటి సమస్యలు ఆయన దృష్టికి రాగా ఆయా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.


అర్జీలను స్వీకరిస్తున్న మంత్రి బి.సి

## వక్ఫ్ ఆస్తుల నమోదుకు నేడు చివరి రోజు


మాట్లాడుతున్న అధికారిని సబిహా పర్వీన్

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** వక్ఫ్ భూముల వివరాలు, నమోదు కొరకు కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఉమ్మీద్ పోర్టల్‌లో నమోదు కొరకు శుక్రవారం ఆఖరి రోజుని కర్నూలు – నంద్యాల ఉమ్మడి జిల్లాల మైనార్టీ సంక్షేమ శాఖ అధికారిని సబిహా పర్వీన్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ వక్ఫ్ భూముల వివరాలు నమోదు కొరకు కేంద్ర ప్రభుత్వం ఉమ్మీద్ పోర్టల్‌ను ప్రారంభించడం జరిగిందని, ఇందులో వక్ఫ్ భూములు, ఆస్తుల నమోదు చేసుకోవడం జరుగుతుందని అన్నారు. కావున అందరూ తప్పకుండా వక్ఫ్ సంబందించిన ఆస్తులను నమోదు చేసుకోవాలని మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి తెలిపారు.

# గ్రామాల అభివృద్ధి కోసమే..

**:- పంచాయతీ రాజ్ వ్యవస్థలో సంస్కరణలు**
**:- జిల్లా కలెక్టర్ డా.ఏ సిరి,ఎమ్మెల్యేలు గౌరుచరితరెడ్డి, బొగ్గుల దస్తగిరి**
**:- కర్నూలు డిడిఓ కార్యాలయం ప్రారంభం**

**కర్నూలు జడ్‌పి, మేజర్‌న్యూస్ :** గ్రామాల అభివృద్ధి, ప్రజలకు మరింత మంచి చేసేందుకే రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ వ్యవస్థలో సంస్కరణలు తెస్తున్నారని ఎమ్మెల్యేలు గౌరు చరితరెడ్డి, బొగ్గుల దస్తగిరిలు అన్నారు. గురువారం కర్నూలు, డిడిఓ కార్యాలయాన్ని జిల్లా పరిషత్ భవనంలో జిల్లా కలెక్టర్ డా.ఏ సిరి, ఎమ్మెల్యేలు దస్తగిరి, గౌరు చరితారెడ్డి, జడ్‌పి సిఈఓ జి నాసరరెడ్డిలు జ్యోతి ప్రజ్వళన చేసి ప్రారంభించారు. అనంతరం డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ చిత్తూరు జిల్లాలో డిడిఓ


డిడిఓ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ డా.ఏ సిరి,ఎమ్మెల్యేలు

కార్యాలయ ప్రారంభ అనంతరం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన ప్రసంగాన్ని వినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 77డిడిఓ కార్యాలయాలను నేడు ప్రారంభించినట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో పంచాయతీ రాజ్ నిధులను దారి మళ్లించారని విమర్శించారు. కనీసం గ్రామ సర్పంచ్‌లకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి నెలకొందని తెలిపారు. ప్రస్తుతం పవన్ కళ్యాణ్


రిబ్బన్ కట్ చేస్తున్న ఎమ్మెల్యేలు గౌరుచరిత, దస్తగిరి

గ్రామాల్లో సిసి రోడ్లు, తాగునీరు, విద్యుత్‌ను పునర్నిర్మించి పంచాయతీ సేవలను మెరుగు పరచడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని గ్రామ పంచాయతీల్లో ఏ విధమైన ఘర్షణలు జరుగకుండా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డిపిఓ భాస్కర్, డిడిఓ రమణారెడ్డి, జిల్లా పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మొండి బకాయిదారులపై కొనసాగుతున్న కొరడా

**కర్నూలు (కెఎంసి), మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థకు పన్నులు చెల్లించని మొండి బకాయిదారులపై అధికారుల కొరడా కొనసాగుతోంది. రెండోరోజు గురువారం కిడ్స్ వరల్డ్ సమీపంలోని నేషనల్ టీ స్టాల్ అండ్ స్వీట్ షాపునకు సంబంధించి రూ.6.58లక్షలు సీజ్ చేశారు. గాయత్రీ ఎస్టేట్ గీతాంజలి నర్సింగ్ కాలేజీకి సంబంధించి రూ.5.53లక్షల బకాయిలు ఉండటంతో ఈఎస్‌డి నోటీసులు జారీ చేశారు. అదనపు కమీషనర్ ఆర్‌జివి కృష్ణ, డిప్యూటీ కమీషనర్ సతీష్ కుమార్ రెడ్డిల ఆద్వర్యంలో మొండి బకాయిదారుల వసూళ్లపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరేళ్లకు పైగా ఆస్తి పన్ను చెల్లించకపోతే ఆర్.ఆర్. యాక్ట్ ప్రకారం ఆస్తి జప్తునకు కోర్టులో చార్జిషీట్ దాఖలు చేస్తామని, రూ.130కోట్ల వరకు బకాయిలు ఉన్నాయని కార్పొరేషన్‌కి ఆర్థిక నష్టం కలిగించే విధంగా బకాయిదారులు వ్యవహరించవద్దని సూచించారు. యజమానులు అందుబాటులో లేకపోతే అద్దెదారులకే నోటీసులు జారీ చేస్తామని, అద్దెదారులు అద్దెలో మినహాయింపు ఇచ్చుకోవాలని సూచించారు. త్వరలో టాప్–100 మొండి బకాయిదారుల వివరాలు ప్రధాన కూడళ్లలో బహిరంగ ప్రదేశాల్లో ఉంచడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ కార్యాలయాల నుంచిరావాల్సిన బకాయిల కోసం లేఖలు రాయడం జరుగుతుందని, త్వరలో శాఖ అధికారులను కలుస్తామని చెప్పారు. నగర ప్రజలకు కెఎంసి సిటిజన్



మాట్లాడుతున్న అదనపు కమీషనర్ ఆర్‌జివి కృష్ణ

ఫ్రెండ్లీగా ఉంటుందని, అధిక పన్ను బకాయిదారులను తగ్గిస్తున్నామని పేర్కొన్నారు. ఏవైనా ఆస్తి పన్ను ఎక్కువగా ఉంటే విస్తీర్ణం, పొరపాట్లు సరిచేస్తామని అంతే తప్ప ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉంటే ఏమీ చేయలేమన్నారు. కార్యక్రమంలో ఆర్ఓ జునైద్, ఆర్ఐలు రాజు, శ్రీకాంత్, భార్గవ్, కె శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## విధులు మరచి మద్యం పట్టిన ఆర్అండ్‌బి అధికారి వీడియో వైరల్

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** ఆర్అండ్‌బి, ఏపిఆర్‌డిసి విభాగంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఆర్‌వి రమణ, ఒక పోలీసు అధికారికి సంబంధించి బుధవారం ఒక కార్యాలయంలో మద్యం సేవిస్తూ వచ్చిన వీడియో సామాజిక మాధ్య మాల్లో విస్తృతంగా ప్రచారం కావడంతో కొన్ని ప్రజా సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సంఘటన బిర్లా కాంపౌండ్ సమీపంలో ఉన్న ఎన్‌జీఓ కార్యాలయంలో జరిగినట్లు వీడియోలో స్పష్టంగా తెలుస్తుంది. ఇక ఇది ఏ సమయంలో జరిగింది అనేది కూడా ఆ వీడియోలలో స్పష్టంగా సమయం కూడా గురువారం బహిర్గతమయ్యాయి.


మద్యం బాటిల్, గ్లాస్‌లతో ఉద్యోగి రమణ

విధుల సమయంలో బాధ్యత లేకుండా ఒక ప్రభుత్వ అధికారి ఇలా తాగుతూ కనిపించడం కూడా ప్రజల్లో చర్చనీయాంశమైంది. ప్రభుత్వ అధికారులే బాధ్యత మరచి ఇలా తాగుతూ ఉండడంపై ప్రభుత్వంపై విమర్శలు కురిపిస్తున్నారు. ఈ వీడియో మంగళవారం జరిగినట్లుగా వీడియోలలో నమోదైందా లేక ఇంతకుముందే జరిగిందా అనే సందేహాలతో సంబంధిత ఏపిఆర్‌డిసి శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భాస్కర్ రెడ్డిని వివరణ కోరగా మద్యం సేవిస్తూ వచ్చిన వీడియోలు ఉన్న భవనం మా కార్యాలయానికి సంబంధించినది కాదని ఇక తాను విధుల సమయంలో మద్యం సేవించాడా..లేదా.. అనే వాటిపై అనుమానాలు ఉన్నాయని ఈ విషయంపై వివరణ కోరుతూ రమణకు నోటీసులు ఇచ్చామని ఇదే విషయాలను తెలుపుతూ పై అధికారులకు కూడా వివరణ ఇచ్చామని ఈఈభాస్కర్‌రెడ్డి తెలియజేశారు.

## స్క్రబ్ టైపస్ వ్యాధి పట్ల ప్రజలను అప్రమత్తంగా చేయాలి

**సి. బెళగల్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో స్క్రిప్ టైపస్ వ్యాధి ఎక్కుగా ప్రభలి ప్రజలను మృతువాత పడుతున్నా రని అందుకు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ యంత్రంగాన్ని అప్రమత్తం చేసిందని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా,,సిరి గురువారం జిల్లా వ్యాప్తంగా వున్నా ప్రభుత్వ వైద్యశాల ప్రముఖ వైద్యులకు కీలక ఆదేశాలు జరిచేసిందని అందుకు వైద్య సిబ్బంది అప్రమత్తంగా వుండి ప్రజలను అప్రమత్తం చేయాలనీ సూచించారు. ముఖ్యంగా గ్రామ,మండల పరిధిలోని ప్రజలు స్క్రబ్ టైపస్ వ్యాధి బారిన పడే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు.అందుకు ముందస్తు చర్యలు ప్రారంభించాలని ఆదేశించారు. గ్రామ. పొలాలు,పచ్చటిగడ్డిలో నుండే ఒక్క జిగురు పురుగు కుట్టడంతో వచ్చే బ్యాక్టీరియా వల్ల ఈవ్యాధి సోకుతుంది. పురుగు కుట్టిన 6 నుండి15రోజుల తరువాత వ్యాధి లక్షణాలు కనిపిస్తాయని,ఈవ్యాధి సోకిన వ్యక్తులు శ్వాస తీసుకోవడం కష్టంగా మారుతుంది, తీవ్ర జ్వరం, తల నొప్పి,వాంతులు, వికారం,ఒళ్ళునొప్పుల వంటి లక్షణాలు కనిపిస్తాయి. జిగురు పురుగు కుట్టిన చోట నల్లగా రంధ్రంగాకనిపిస్తుందనివైద్యులు తెలిపారు. ఇటువంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఈ వ్యాధి పట్ల ప్రజలకు ఆయా గ్రామాల ఆశ కార్యకర్తలు,ఏఎన్ఎం లు, ఎంఎల్ హెచ్పి లు అవగాహన కల్పించి ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.

